నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

యాదాద్రి భువనగిరి

బుధవారం 18 అక్టోబర్ 2023
WEDNESDAY, OCTOBER 18, 2023

YADADRI BHUVANAGIRI

పేజీలు : 12
PAGES


# కేసీఆర్ బీమా.. ఇంటింటికీ ధీమా

## ఆపత్కాలంలో అండగా సీఎం కేసీఆర్



- కుటుంబ పెద్దను కోల్పోయిన క్షణంలో ఆర్థిక భరోసా
- కారణంతో సంబంధం లేకుండా రూ.5లక్షల బీమా
- రూ.4వేల ప్రీమియం ప్రభుత్వమే చెల్లింపు
- తెల్లరేషన్ కార్డు ఉన్న పేదలంతా అర్హులే
- మ్యానిఫెస్టోలో పొందుపర్చిన బీఆర్ఎస్
- రైతుబంధు తరహాలోనే అమలు చేస్తా మని ముఖ్యమంత్రి ప్రకటన
- జిల్లాలో 2,03,335 కుటుంబాలకు ప్రయోజనం
- మానవీయ కోణంలో గొప్ప పథకమంటూ ప్రశంసలు



అప్పటివరకు కుటుంబ పెద్దగా.. ఇంటికి ఆదెరువుగా ఉండి ధైర్యమిచ్చిన వ్యక్తి చనిపోతే ఆ బాధ వర్ణనాతీతం. ఓ వైపు మనిషి దూరమైన దుఃఖం... మరోవైపు అప్పటివరకు బాధ్యతలు మోసిన వ్యక్తి లేకపోవడంతో చుట్టుముట్టే ఆర్థిక సమస్యలు. వాటితో మానసికంగా కుటుంబం మరింత కుంగుబాటుకు గురవడం ఖాయం. పెద్ద దిక్కును కోల్పోయిన లోటు ఎవ్వరూ పూడ్చలేనిదైతే.. ఆర్థికంగా భరోసానిస్తే ఆ కుటుంబం ఎంతో కొంత నిలదొక్కుకునే అవకాశం మాత్రం ఉంటుంది. ఎంతో మంది నిరుపేదలు, సామాన్యులు వివిధ కారణాలతో కుటుంబ పెద్దను కోల్పోయి వీధిన పడుతున్న తరుణంలో ముఖ్యమంత్రి కేసీఆర్ మానవీయ కోణం నుంచి పుట్టిందే కేసీఆర్ బీమా పథకం. సమాజంలోని అట్టడుగువర్గాల అభ్యున్నతి కోసం ఎన్నో అద్భుతమైన పథకాలను అమలు చేస్తున్న సీఎం కేసీఆర్ మరో గొప్ప పథకాన్ని బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో ప్రకటించడంపై సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. రైతు బీమా తరహాలో రాష్ట్రంలో తెల్లరేషన్‌కార్డు ఉన్న ప్రతి కుటుంబానికీ ఈ బీమా పథకాన్ని వర్తింపజేయనున్నారు. ఎల్ఐసీ ద్వారా ప్రభుత్వమే ప్రీమియం కట్టనున్నది. ఎవరైనా కుటుంబ పెద్దను కోల్పోతే బాధిత ఫ్యామిలీకి రూ.5లక్షల నగదు అందనున్నది. ఈ పథకం కింద జిల్లాలో 2,03,335 కుటుంబాలకు ఆర్థిక భరోసా లభించనున్నది.

– యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 17 (నమస్తే తెలంగాణ)

8లో..

### గతంలో ఏ ప్రభుత్వమూ ఇట్ల ఆదుకోలేదు



ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తానన్న బీమా పథకం పేద కుటుంబానికి ధీమాగా ఉంటుంది. ఒక కుటుంబానికి బీమా చేయాలంటే ఎంతో ఖర్చుతో కూడుకున్నది. అలాంటి బీమాను ప్రభుత్వమే ఉచితంగా చేస్తామని చెప్పడం సంతోషంగా ఉంది. గత ప్రభుత్వాలు పేదలకు ఉపయోగపడే ఇలాంటి పథకాలు ప్రవేశపెట్టలేదు. ఒక ఇంటి పెద్ద కోల్పోతే ఆ కుటుంబ రోడ్డున పడకుండా బీమా ద్వారా వచ్చే 5 లక్షల రూపాయలు ఎంతో ఆసరా అవుతాయి. ప్రజలకు కావాల్సినవన్నీ అమలు చేస్తున్న బీఆర్ఎస్ సర్కారుకు అండగా ఉంటాం.

*–గుర్రాల శ్రీశైలం, భువనగిరి*

ఏ మొహం పెట్టుకుని ఓట్లడుగుతారో ప్రశ్నించండి

60 ఏండ్లలో ఆ పార్టీ చేసిందే ముంది?

ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి

బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు



కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ప్రభుత్వ విప్ సునీత, డీసీసీబీ చైర్మన్ మహేందర్‌రెడ్డి

2లో..

## కాంగ్రెస్ నేతలను నిలదీయండి

‘ఎన్నికల ముందు మోసకారి మాటలతో వస్తున్న కాంగ్రెస్ నేతలను ప్రజలు నిలదీయాలి. 60 ఏండ్లు అభివృద్ధిని విస్మరించిన వాళ్లు ఇప్పుడు ఏం మొహం పెట్టుకుని వస్తున్నారని ప్రశ్నించాలి’ అని ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి కోరారు. మంగళవారం యాదగిరిగుట్ట, రాజాపేట, తుర్కపల్లి మండలాలకు చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా గొంగిడి దంపతులు గులాబీ కండువాలు కప్పి వారిని ఆహ్వానించారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను జనం నమ్మడం లేదని స్పష్టం చేశారు. సీఎం కేసీఆర్ పాలనలో ఆలేరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుంటున్నామని, మరొకసారి గెలిపించి మరింత అభివృద్ధికి సహకరించాలని కోరారు.

*– యాదగిరిగుట్ట, అక్టోబర్ 17*

## రామన్నపేటలో గులాబీ రెపరెపలు

ఎమ్మెల్యే చిరుమర్తి రోడ్‌షో తరలివచ్చిన జనం

అభివృద్ధి కావాలో, అరాచక శక్తులు కావాలో ప్రజలు ఆలోచించాలి

ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



రోడ్‌షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రచారంతో రామన్నపేట మండల కేంద్రం గులాబీమయమైంది. ఎమ్మెల్యే మంగళవారం రోడ్‌షో చేపట్టగా.. బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు పెద్దఎత్తున తరలివచ్చారు. మల్లికార్జున రైస్‌మిల్లు నుంచి బస్టాండ్ వరకు సాగిన రోడ్‌షో జనంతో కిక్కిరిసింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ ఇది ధర్మానికి, అధర్మానికి జరిగే యుద్ధమని, అభివృద్ధి కావాలో.. అరాచక శక్తులు కావాలో ప్రజలు ఆలోచించాలని కోరారు. నియోజకవర్గ అభివృద్ధి కోసమే తాను బీఆర్ఎస్ జెండాను పట్టానని గుర్తుచేశారు. రామన్నపేటలో జరిగిన అభివృద్ధిని చూసి తనకు మద్దతు పలుకాలని కోరారు.

*– రామన్నపేట, అక్టోబర్ 17*

IVలో..



రామన్నపేటలో రోడ్ షోలో పాల్గొన్న బీఆర్ఎస్ శ్రేణులు, కార్యకర్తలు, ప్రజలు

## నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలి

పోలింగ్ సజావుగా జరిగేలా ఏర్పాట్లు చేయాలి

అన్ని కేంద్రాల్లో వసతులు కల్పించాలి

కలెక్టర్ హనుమంతు కొండిబా

3లో..